# ఎన్‌హెచ్‌ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- కలెక్టరేట్‌లో అధికారులతో ఎన్‌హెచ్‌లు, ఎల్కతుర్తి జంక్షన్ పనులపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య, పక్కన బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ, మార్చి 22 : జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సిద్దిపేట-ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై సమావేశం నిర్వహించారు. సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డీజీ పరిధిలో జిల్లాలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 7.5 కిలోమీటర్లలో ఇప్పటివరకు16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఎల్కతుర్తి-ముల్కనూర్ పరిధిలో ఒక కిలోమీటర్ నిర్మాణ పని పురోగతిలో ఉన్నదని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలోని నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు చెప్పగా, ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, విద్యుత్ పాల్గొన్నారు. అలాగే ఎల్కతుర్తిలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేశ్‌తో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జంక్షన్ చుట్టూ గ్రిల్స్, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం తదితర పనులు నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

**పెండింగ్ పనుల్లో వేగం పెంచాలి..**

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అంగన్‌వాడీ కేంద్రాల భవనాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ మరమ్మతు పనుల పురోగతిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రాల్లో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీవోలను ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి పాల్గొన్నారు. అలాగే మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 216 మంది లబ్ధిదారులను ఏడు కేటగిరీల్లో ఎంపిక చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సీడబ్ల్యూసీ చైర్మన్ అనిల్‌చందర్ రావు, సీడీపీవోలు విశ్వజ, స్వాతి, స్వరూప, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్‌చార్జి ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో ఎర్త్ అవర్..**

కలెక్టరేట్‌లో ఎర్త్ అవర్ పాటించారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకు విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఆఫ్ చేశారు.

**పర్యావరణంపై మరింత అవగాహన పెరగాలి..**

హనుమకొండ చౌరస్తా : పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రజల్లో మరింత అవగాహన రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్, ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అవసరమైన మేరకే లైట్లు, ఇతరత్రా అవసరాలకు విద్యుత్‌ను వినియోగించుకోవాలన్నారు. సోలార్ పవర్, పునరుజ్జీవ వనరుల వినియోగంపై దృష్టి సారించినట్లు తెలిపారు. తడి, పొడి చెత్త వేరు చేయడం ద్వారా పునర్వినియోగం, రీసైకిల్ చేయొచ్చన్నారు. పంటల సాగులో రసాయనిక ఎరువులకు బదులు పర్యావరణహిత వర్మీ కంపోస్టు వినియోగించేలా రైతులను ప్రోత్సహించిన ఉమ్మడి జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా మాట్లాడుతూ.. భూతాపం నుంచి ధరిత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్, మారి, ప్రజ్వల్ సంస్థల ప్రతినిధులు వంశీకృష్ణ, వరంగల్ డీసీవో సంజీవరెడ్డి, అక్కాల రమేశ్ పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే 'కుసుమ్ ఏ'

**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 22 : రైతులకు నిరంతర ఆదాయం వచ్చి ఆర్థికంగా బలోపేతం కావడానికి 'కుసుమ్ ఏ' పథకం ప్రారంభించామని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్ల కార్యాలయాల్లో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో భాగంగా నక్కలగుట్టలోని విద్యుత్‌భవన్ నుంచి సీఎండీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 16 సర్కిళ్ళ, సెస్ పరిధిలోని రైతులతో నేరుగా మాట్లాడారు. సౌరశక్తిని ఉత్పత్తి చేసి మరింత ఆదాయం సమకూర్చుకోడానికి సువర్ణ అవకాశమన్నారు. సోలార్ ద్వారా ఉత్పత్తి చేసిన ప్రతి యూనిట్‌కు రూ.3.13 చొప్పున ప్రతి నెల వారి ఖాతాలో జమ చేస్తామని వివరించారు. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రూ.2 కోట్ల వరకు 6శాతం వడ్డీతో షెడ్యూల్డ్ బ్యాంకులు రుణాలు ఇస్తాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రైతులు ఈ నెల 28వ తేదీ వరకు రూ.లక్ష పూచీకత్తు సొమ్మును డిపాజిట్ చేయాలని కోరారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పూచీకత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తామని తెలిపారు. 25 సంవత్సరాల అగ్రిమెంట్‌తో రైతులు ఆదాయం పొందవచ్చని చెప్పారు. సీఈలు వెంకటరమణ, రాజు హన్, జీఎం మల్లికార్జున్, టీజీ రెడ్కో డీజీఎం వెంకటరమణ, డీఈలు అమర్‌నాథ్, సంపత్‌రెడ్డి, ఏఈ శ్రీపాల్, హనుమకొండ సర్కిల్‌లో జరిగిన సదస్సులో ఎస్‌ఈమధుసూదన్‌రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, డీఈ టెక్నికల్ విజేయందర్‌రెడ్డి, హనుమకొండ టౌన్ డీఈ సాంబారెడ్డి, హనుమకొండ రూరల్ డీఈ సామ్యానాయక్, వరంగల్ సర్కిల్‌లో జరిగిన సదస్సులో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎస్ఈ గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.



నలుగురు నిందితుల అరెస్ట్ చూపిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

## వేర్వేరు చోట్ల ముగ్గురు చైన్ స్నాచర్ల అరెస్ట్

- పోలీసుల అదుపులో మరో దొంగ
- రూ.8లక్షల నగదు, 77గ్రాముల గోల్డ్, ఆటో, బైక్ స్వాధీనం

సుబేదారి, మార్చి 22 : హనుమకొండ, కాజీపేట, కేయూసీ పోలీసు స్టేషన్ల పరిధిలో ముగ్గురు చైన్ స్నాచర్లు, ఒక దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.4,90లక్షల విలువైన బంగారు అభరణాలు, రూ.8లక్షల నగదు, ఆటో, బైక్, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో సీపీ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడించారు. వరంగల్ కోట ప్రాంతానికి చెందిన చాపర్తి రాజేశ్ రెడ్డికాలనీలో ఈ నెల 11న బైక్‌పై వచ్చి ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో నుంచి రెండున్నర తులాల గోల్డ్ చైన్ లాక్కెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు రాజేశ్‌ను అరెస్ట్ చేసి విచారించారు. హనుమకొండ, కేయూసీ, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి రూ.4.75లక్షల విలువైన గోల్డ్, రూ.10వేల నగదు, బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఐనవోలుకు చెందిన ఆటో డ్రైవర్ తాళ్లపల్లి సంపత్, నడికూడకు చెందిన చుక్క మురళీ శుక్రవారం కాజీపేట పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కిరాణా షాపులో బిస్కెట్ ప్యాకెట్లు కొనుగోలు చేసి, షాప్ యజమాని మెడలోని రోల్డ్ గోల్డ్ చైన్ లాక్కెళ్లారు. కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి 24 గంటల్లో ఇద్దరిని అరెస్ట్ చేసి, రూ.15వేల విలువైన రోల్డ్ గోల్డ్ చైన్, ఆటో, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన స్వాతి కిరణ్, గూడమల్ల వినయ్‌కుమార్ గత నెల 18న కాజీపేటకు కారులో వచ్చారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన రూ.8లక్షలు ఉన్న బ్యాగును కారు వెనుక సీట్లో పెట్టారు. ఆ రాత్రి కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలోని భీమారంలోని ఓ హోటల్‌లో బస చేశారు. కారు డ్రైవర్, కర్ణాటకకు చెందిన కార్తీక్ కారు డబ్బుల బ్యాగును ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ కారు డ్రైవర్‌ను హైదరాబాద్ వనస్థలిపురంలో అదుపులోకి తీసుకొని, రూ.8లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. కేసులను ఛేదించిన క్రైం డీసీపీ జనార్దన్, సెంట్రల్ జోన్ డీసీపీ సలీమాను సీపీ అభినందించారు.

## బధిరుల పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

న్యూశాయంపేట, మార్చి 22 తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మయూరి గార్డెన్ లైన్ ప్రగతినగర్‌కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరులు ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 25 నుంచి మే 25వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనర్సమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులతో పాటు ఆయా విద్యార్థుల సదరం, పుట్టిన తేదీ సర్టిఫికెట్, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, నాలుగు పాస్ ఫొటోలు జతచేయాల్సి ఉంటుందని తెలిపారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2459374, 9440739423, 8801117608 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
I.A.No. 878 of 2018
in
O.S.No.1886 of 2018
**Between:**
**Ch. Saidulu & another ...Petitioners/Plaintiffs**
**AND**
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents/Defendants
To
**1. Nannuru Neeraja**, W/o N. Venkat Reddy, R/o H.No. 8-3-105/1,Pcddabanda, Nalgonda District. **(D-5)**
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents/Defendants No.5,7&11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No.878/2018 seeking for the relief of restraining you and other respondents/defendants from changing the physical features of the Petition Schedule-C,D&E Properties which are part and parcel of the suit Schedule-A&B Properties till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hcrcby informed that the above petition/suit is stood posted to 08.4.2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 08.4.2025, without fail. If you don't attend the case on that date, the said petition/suit will be decided in your absence. Hence this Notice.
**By order of the Court**
**Sd/- (Gajjala Venkata Reddy),** Advocate
Plot No. 80/D, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyd-500102, Mobile: 9989286688

**IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
I.A.No. 879 of 2018
in
O.S.No.1886 of 2018
**Between:**
**Ch. Saidulu & another ...Petitioners/Plaintiffs**
**AND**
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents/Defendants
To
**1. Yeruva Jaipal Reddy**, S/o Y. Mar Reddy, R/o Mariyapuram Village, Narasapuram Post, cheryal Tq, Narmita Mandal, Warangal District. **(D-11)**
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents/Defendants No.5,7&11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No.879/2018 seeking for the relief of restraining you and other respondents/defendants from alienating the Petition Schedule-A&B Properties to third parties till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above petition/suit is stood posted to 08.4.2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 08.4.2025, without fail. If you don't attend the case on that date, the said petition/suit will be decided in your absence. Hence this Notice.
**By order of the Court**
**Sd/- (Gajjala Venkata Reddy),** Advocate
Plot No. 80/D, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyd-500102, Mobile: 9989286688

**IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
I.A.No. 880 of 2018
in
O.S.No.1886 of 2018
**Between:**
**Ch. Saidulu & another ...Petitioners/Plaintiffs**
**AND**
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents/Defendants
To
**1. Yeruva Jaipal Reddy**, S/o Y. Mar Reddy, R/o Mariyapuram Village, Narasapuram Post, Cheryal Tq, Narmita Mandal, Warangal District. **(D-11)**
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents/Defendants No.5,7&11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No.880/2018 seeking for the relief of restraining you and other respondents/defendants from interfering into the Petition Schedule-F Property which is the part and parcel of the Petition Schedule-A Property till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above petition/suit is stood posted to 08.4.2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 08.4.2025, without fail. If you don't attend the case on that date, the said petition/suit will be decided in your absence. Hence this Notice.
**By order of the Court**
**Sd/- (Gajjala Venkata Reddy),** Advocate
Plot No. 80/B, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyd-500102, Mobile: 9989286688

**IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR**
**O.S.No. 1886 OF 2018**
**BETWEEN:**
**Ch.Saidulu & Another** ...Plaintiffs
AND
**Pulagam Venkata Satyanarayana Reddy & Others** ...Defendants
To
**1. Yeuruva Jaipal Reddy**
S/o. Y. Mar Reddy, R/o. Mariyapuram Village Narasapuram Post, Cheryal Tq. Narmita Mandal, Warangal Dist. **(D-11)**
You are hereby informed that the Plaintiffs had instituted the above suit against you i.e., Defendants No.5,7 &11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd.Instruments as null &void and not binding on them pertaining to the property therein. The summons were also sent to you to the above said address several times in the above suit from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above suit is stood posted to 08.4.2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 08-04-2025, without fail. If you don't attend the case on that date, the said suit will be decided in your absence. Hence this Notice.
**//By Order of the Court//**
**Sd/- GAJJALA VENKATA REDDY**
ADVOCATE
Plot No. 80/B, Road No.3, Green Hills Colony
Kothapet, Hyderabad-500102
Cell: 9989286688

यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హుజూరాబాద్ (02131) శాఖ, ఇం.నెం.20-558, గాంధీనగర్ రోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా-505468, ఇమెయిల్: ubin0802131@unionbankofindia.bank

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)**

**దిగువ వారికి: రుణగ్రహీత(లు): శ్రీమతి పొలుసాని రజిత భర్త శ్రీ పి.శ్రీనివాస్ రావు, యజమాని: మెసర్స్ శ్రీనిథ స్టోన్ క్రషర్,** సర్వే నెం.334/ఎ, కొత్తగట్టు (గ్రామం), శంకరపట్నం (మం), కరీంనగర్ జిల్లా, ఫోన్ నెం.: 9963173488/9059307686. **కో-ఆబ్లిగెంట్స్: శ్రీ పొలుసాని శ్రీధర్ రావు తండ్రి పి.నీలాద్రి రావు,** ఇం.నెం.5-116, సురారం (గ్రామం), ఎల్కతుర్తి (మం), వరంగల్ 9849972289. **శ్రీ పొలుసాని శ్రీనివాస రావు తండ్రి పి.మాధవ రావు,** ఇం.నెం.2-304, సిద్ధార్థనగర్ కాలనీ, హుజూరాబాద్, కరీంనగర్-505468, సెల్: 9963173488.
**సర్/మేడమ్,**
**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు పొలుసాని రజితకు చెందిన ఆస్తి యొక్క విక్రయం.**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 02131- హుజూరాబాద్ శాఖ, ఇం.నెం.20-558, గాంధీనగర్ రోడ్, హుజూరాబాద్ కరీంనగర్ జిల్లా-505468, సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **13-10-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **03-10-2024న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.
**ఆస్తి షెడ్యూల్**
1. వరంగల్ జిల్లా, పరకాల గ్రామం మరియు మండలం, వార్డ్ నెం.9, సర్వే నెం.179లో 2033.00 చ.గజాలు విస్తీర్ణం, ఇం.నెం.9-33 కలిగిన నివాస ప్లాట్, **సరిహద్దులు:** తూర్పు: 18'0'' వెడల్పు రోడ్, పడమర: మినుపల సుధాకర్ రావు ఇం.నెం.9-33, ఉత్తరం: మినుపల నరసయ్య ఇం.నెం.9-30, దక్షిణం: ఎన్.పాపారావు మరియు వెంకట్రావ్ భూమి.
2. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు వద్ద గల సర్వే నెం.334/లో 1.19 గుంటలు విస్తీర్ణం, క్రషర్‌తో ఖాళీ ప్లాట్. **సరిహద్దులు:** తూర్పు: తుమ్మ సుధాకర్ రెడ్డి వ్యవసాయ భూమి, పడమర: అంబాల లింగయ్య వ్యవసాయ భూమి, ఉత్తరం: వర్ధినేని స్వరూప (లక్ష్మి) వ్యవసాయ భూమి, దక్షిణం: కెసి కెనాల్ భూమి.
**ప్రదేశం: హుజూరాబాద్,** **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
**తేది: 20-12-2024** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ : కేయూ వీసీ

హనుమకొండ చౌరస్తా, మార్చి 22 : యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉన్నదని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీ కామర్స్ కాలేజీ సెమినార్ హాల్‌లో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ మనోహర్ అధ్యక్షతన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్‌ను నిర్మించేందుకు యువత అతి ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మమత, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ రాధిక పాల్గొన్నారు.

**సంకీర్ణ రాజకీయాలతో విజయవంతమైన సమాజం..**

సంకీర్ణ రాజకీయాలతో విజయవంతమైన సమాజమని కేయూ వీసీ అన్నారు. కేయూ సెనేట్ హాల్‌లో నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలు నిస్వార్థపూరితంగా ఉండాలన్నారు. రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ.. టీం వర్క్‌తో ఏదైనా సాధ్యమని జాతీయ సదస్సు తెలియజేసిందన్నారు. 9 సెషన్లలో సమర్పించిన పరిశోధనా పత్రాలను పుస్తక రూపంలో తీసుకురాగా, అతిథులు ఆవిష్కరించారు.

## టీబీపై అవగాహన సదస్సు

నయీంనగర్/కాజీపేట, మార్చి 22 : కేయూ రోడ్డులోని ప్రభుత్వ ఛాతీ టీబీ హాస్పిటల్ సెమినార్ హాల్‌లో సూపరింటెండెంట్ పంతం సుధీర అధ్యక్షతన టీబీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో అప్పయ్య మాట్లాడుతూ.. హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌ను వంద శాతం నియంత్రించాలంటే అన్ని స్థాయిల్లో హెచ్‌ఐవీ పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాంకుమార్, జీఎంహెచ్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, డీటీసీవో హిమబిందు, దివ్య, శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు. టీబీ (క్షయ వ్యాధి) రహిత సమాజం కోసం కృషి చేయాలని టీబీ నియంత్రణ అధికారి హిమబిందు అన్నారు. కాజీపేట రైల్వే డీజిల్ లోకో షెడ్డులో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ డీఎంఈ వెంకట్‌కుమార్, రైల్వే వైద్య అధికారి ధీరజ్‌కుమార్, సోమిడి వైద్యాధికారి అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, క్షయ వ్యాధి సమన్వయ అధికారి సుష్మ, కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, డీపీపీఎం నగేశ్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

దామెర, మార్చి 22 : ప్రశాంత వాతావరణంలో పదోతరగతి పరీక్షలను నిర్వహిస్తున్నామని డీఈవో వాసంతి అన్నారు. శనివారం దామెర పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా సిటింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 22 : వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది, కండక్టర్, డ్రైవర్లు ఈ వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను సూచించారు. శనివారం ఆర్ఎం కార్యాలయంలో అన్ని డిపోల మేనేజర్లతో జరిగిన సమావేశంలో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్, అకౌంట్స్ ఆఫీసర్ రవీంద్రరావు, పర్సనల్ ఆఫీసర్ అర్పిత పాల్గొన్నారు.

## సభ్యుల్లో సహకార స్ఫూర్తి, చైతన్యం కల్పించాలి

హనుమకొండ, మార్చి 22 : సహకార సభ్యులకు సహకార సంఘాలపై స్ఫూర్తి, చైతన్యం కల్పించాలని జిల్లా సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి అన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లోని డీసీవో కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సహకార ఫంక్షనల్ రిజిస్ట్రార్లను ఉద్దేశించి సంజీవరెడ్డి ప్రసంగించారు. డీఆర్డీవో మేన శ్రీను, ఆడిట్ అధికారి కోదండరాములు, కల్పలత సూపర్‌బజార్ ఎండీ జగన్‌మోహన్‌రావు, కేసీటీసీ ప్రిన్సిపాల్ యాకూబ్ నాయక్, హ్యాండ్లూం డెవలప్‌మెంట్ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు ధర్మసాగర్ చెరువులోకి నీటి విడుదల

హనుమకొండ, మార్చి 22 : ఈ నెల 23న సాయంత్రం లేదా 24వ తేదీ ఉదయం కల్లా ధర్మసాగర్ చెరువులోకి నీరు వదులుతామని నీటిపారుదల శాఖ అధికారులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. దేవన్నపేట పంపు హౌస్ ఫేజ్-3 డ్రై రన్ పూర్తైన నేపథ్యంలో నీటిని విడుదల చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.


## బీఆర్‌ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్



బైరాన్‌పల్లిలో జట్టి రాజేందర్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

హసన్‌పర్తి, మార్చి 22 : బీఆర్‌ఎస్వీ కేయూ ఇన్‌చార్జి నాయకుడు జట్టి రాజేందర్‌ను శనివారం బైరాన్‌పల్లిలోని ఆయన నివాసంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు చేస్తే బీఆర్‌ఎస్ నాయకులు భయపడరన్నారు. ఈ నెలలోనే మూడు సార్లు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని, సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టిపెట్టకుండా బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**ఎల్కతుర్తి మండలంలో ముందస్తు అరెస్టులు..**



పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నేత శివ

కాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం బీఆర్‌ఎస్‌వీ నేతలను ముందస్తు అరెస్టులతో భయపెట్టాలని చూస్తున్నదని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా తనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. బీఆర్‌ఎస్‌వీ నేతలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతున్నదన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. విద్యారంగానికి రూ.23వేల కోట్లు కేటాయించిందని, విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడ తాము నిరసనలు తెలుపుతామోనని, అసెంబ్లీ ముట్టడిస్తామోనని ముందస్తు అరెస్టులు చేస్తున్నట్టు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఇదే పునరావృతం అయితే ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మార్చి 22 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోతన, కడిపికొండ సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు భద్రకాళీ టెంపుల్, జీడబ్ల్యూఎంసీ మున్సిపాలిటీ ఆఫీస్, రంగంపేట, ఎంజీఎం క్రాస్‌రోడ్డు, భట్టుపల్లి, కొత్తపల్లి, సైనిక్‌పురి ఏజీఎల్ ఏరియా, కడిపికొండ, ఆర్‌జీకే క్వార్టర్స్, సూర్యకుటీర్, బోడగుట్ట, అయోధ్యపురం, నక్కలగుట్ట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8.30 నుంచి 10.30గంటల వరకు వినాయకనగర్, సర్క్యూట్ హౌస్ రోడ్డు, కోర్టు ఏరియా, భవానీనగర్, గోకుల్‌నగర్, అశోక కాలనీ, వికాస్‌నగర్, నక్కలగుట్ట మెయిన్‌రోడ్డు ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్.. యువకుడి మృతి

ఆత్మకూరు, మార్చి 22 : గూడెప్పాడ్ శివారులోని భారత్ పెట్రోల్ పంపు వద్ద శనివారం రాత్రి బైక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలానికి చెందిన నర్సింగతండా శివారులోని మల్లె చెరువుతండాకు చెందిన కొర్ర రంజిత్ కాకతీయ యూనివర్సిటీలో బీటెక్ థర్డియర్ చదువుకుంటున్నాడు. శనివారం రంజిత్ తన స్నేహితురాలితో కలిసి బైక్‌పై లక్నవరం వెళ్లి తిరిగి హనుమకొండకు వస్తుండగా గూడెప్పాడ్ శివారులో రాంగ్ రూట్లో వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టగా రంజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. అమ్మాయికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## టీజీవోల కార్యవర్గ సమావేశం



మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రావు

హనుమకొండ, మార్చి 22 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యవర్గ సమావేశం శనివారం టీజీవో భవనంలో జరిగింది. పరకాల గ్రూప్ -2 అధికారుల నియామకం సందర్భంగా ఎంపీవోలు రివర్షన్ కాకుండా చూడాలని వరంగల్ శాఖ జాయింట్ సెక్రటరీ పాక శ్రీనివాస్ కోరారు. కార్యనిర్వాహక అధికారులు అందరికీ వెహికల్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఆయుష్, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమకు సంవత్సరాల తరబడి పదోన్నతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. టీజీవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికపుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, డీసీవో సంజీవరెడ్డి, కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీజీవో వరంగల్ అధ్యక్షుడు రాంరెడ్డి, హనుమకొండ శాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మేయర్ గుండు సుధారాణి**



టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్ఆర్ఎస్, నాలాల విస్తరణపై సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, మార్చి 22 : ఎల్ఆర్ఎస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్ఆర్ఎస్, నాలా విస్తరణ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించి 25 శాతం రాయితీని పొందాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ లేని ప్లాట్లలో గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వమన్నారు. నాన్ కమర్షియల్‌గా అనుమతులు పొంది కమర్షియల్‌గా వినియోగిస్తున్న భవనాలను వెంటనే గుర్తించి పన్నుల కొత్తగా మదింపు చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలపై పన్నుల విధించాలన్నారు. నగర ముంపు నివారణలో భాగంగా నాలాల విస్తరణ చేపట్టాలన్నారు. ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏప్రిల్ 15 నుంచి నాలాల విస్తరణ, నాలా ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో సిటీ ప్లానర్ రవీందర్ రాథోడ్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నస్రీన్ బానో, ఇర్షాద్, రజిత పాల్గొన్నారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌తో పాటు పుప్పాలగుట్ట, చార్‌బౌళి వాటర్ ట్యాంకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో గ్రేటర్‌లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిల్టర్ బెడ్ పరిధిలో లీకేజీలను వెంటవెంటనే అరికట్టాలన్నారు. పోచమ్మమైదాన్‌లోని ఈ సేవ కేంద్రాన్ని పరిశీలించి పన్నుల వసూళ్ల తీరును తెలుసుకున్నారు. మీ సేవ పైఅంతస్తులోని గదులను శుభ్రం చేసి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అర్బన్ మలేరియా సిబ్బంది కోసం ఆఫీసుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఈఈ శ్రీనివాస్, డీఈలు రంగారావు, కృష్ణమూర్తి, ఏఈలు విజయలక్ష్మి, హబీబ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ గోల్కొండ శ్రీను పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్**



★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

**EAPCET NEET**
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

**WANTED**
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:**9908432153 & 7288826032.**
NTW-6572

**గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్**



★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

**WANTED**
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
**NT-330667-All**

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**TOURS & TRAVELS**
★**16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్,** ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
**NT-1899**

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565